# భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము

## సివిల్ అప్పీల్లేట్ అధికార పరిధి

## సివిల్ అప్పీల్ నెం.8774/2010

సంతోష్ వర్మ (డి)చట్టపర వారసులు ద్వారా .....అప్పీలుదారు(లు)

వర్సెస్

డి.ఎన్. రాజు మరియు ఇతరులు ..... ప్రతివాదు(లు)

మరియు

సివిల్ అప్పీలు నెం.8782/2010

## ఉత్తర్వు

మేము ఇరు పక్షాల న్యాయవాదుల వాదనను విన్నాము.

ఈ అప్పీళ్ళు ,సెకండ్ అప్పీలు నెంబర్లు. 212 , 213 , 214 , 217 , 218 మరియు 223/2005 తేది.13-12-2006 నాడు హైకోర్టు వెలువరించిన ఉమ్మడి తీర్పును సవాలు చేస్తూ దాఖలు చేయబడినవి. తద్వారా సదరు అప్పీళ్ళు అనుమతించుచు , క్రింది కోర్టు ఇచ్చిన తీర్పు మరియు ఉత్తర్వులు హైకోర్టు కొట్టి వేసినది.

ఉత్తర్వు యొక్క స్వభావముపై మేము పాస్ చేయాలని ప్రతిపాది ంచునది ఏమనగా, ప్రతివాదుల ద్వారా తొమ్మిది దావాలు నిర్ధిష్ట పని తీరు ఉపశమనము కొరకు దాఖలు చేయబడినవే తప్ప , కేసు యొక్క మాతృకను విడదీయుట అనవసరము. సదరు విషయమునకు వ్యతిరేకముగా ఈ కేసు హైకోర్టు వరకు సెకండ్ అప్పీలు రూపములో వెళ్ళినవి.

తేది.03-03-2005నాటిఉత్తర్వుల ద్వారా సెకండ్ అప్పీలు అనుమతించుచు , చట్టం యొక్క గణనీయమైన 5 ప్రశ్నలు మాత్రమే హైకోర్టు పొందుపరిచినది. అవి ఈ క్రింద విధముగా ఉన్నవి.

"1. సాక్ష్యాధార చట్టము నందు , సెక్షన్ 70ను పురస్కరించుకొనినను ,ఒక దస్తావేజును సాక్షి ధృవీకరించినప్పటికి , అట్టి దస్తావేజును నిరూపించుటకు ,దానిని వ్రాసిన వ్యక్తి తనకు తానుగా వ్రాసినట్లు ఒప్పుకున్న సందర్భములోకూడా అతనిని విచారించవలసిన అవసరము ఉన్నదా ?

2. ఎక్స్ బిట్ ఎ-1 అగ్రిమెంట్ వ్రాసినదిలేనిదిమరియు పూర్తిగా విలువ తీసుకొన్నట్లు మరియు కొనుగోలు దారునకు / వాదులకు(భూమి) స్వాధీనపర్చిన విషయము ప్రత్యేకించి మరియు వర్గీకరించి ఒప్పుకొన్నది మరియు ఒప్పందం యొక్క నిర్ధిష్ట పని తీరును కొట్టి వేసిన నిర్ణయము సరియైనదా ?

3. ఎక్స్ బిట్ ఎ-1 క్రింద ఒప్పుకున్న దానికి అమ్మకము చేసిన వారు పట్టణ భూ పరిమితి చట్టం(అర్బన్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్) క్రింద అనుమతితీసుకొనుటకుబాధ్యత తీసుకున్నారా,మరియు అమ్మకముదారుడు దావా వేసే నాటికి సదరు అనుమతిని పొందుటలో విఫలమైనాడా ?

4. అగ్రిమెంట్ అమలుకు దావాదారులు 11 సంవత్సరముల వర కు నోటీసు ఇవ్వని కారణముగా దిగువ కోర్టు అట్టి దానిని తిరస్కరించుట,ముఖ్యముగా ఆస్థిని పొంది లబ్ధిదారులకు ఎక్స్ బిట్ ఎ-1 క్రిందదాఖలు పర్చినపుడు సబబు అయినదా ?

5. ఆమె ఏజంటు కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం , ప్రిన్సిపాల్ కు బాధ్యత యొక్క పని తీరును నివారించడానికి 8 సంవత్సరాల ముందు అట్టి దానిని రద్దు చేసుకొనడానికి అవకాశం తెరచి ఉందా?"

అప్పీళ్ళు విచారణ పైన తెలుపబడిన చట్టం యొక్క గణనీయమైన ప్రశ్నల ఆధారముగా కొనసాగించబడినప్పటికిని, హైకోర్టు తుది తీర్పు ఇచ్చినపుడు , ఈ క్రింద పొందుపరచిన చట్టం యొక్క

గణనీయమైన రెండు ప్రశ్నలు కూడా రూపొందించి హైకోర్టు నిర్ణయించినట్లు బహిర్గతమైనది. అవి ఈ క్రింద విధముగా ఉన్నది.

"1. దావా ఒక నిర్ధిష్ట పనితీరు కోసం పరిమిత వ్యవధిలో వేసినపుడు, ఉపశమనము పరిహారం కొరకు ఆలస్యం అయినది అని , అట్టి దానిని త్రోసిపుచ్చ వచ్చునా ?

2. జి.పి.ఏ వ్రాసిన యాజమాని , జి.పి.ఏ. పొందిన వాని ద్వారా ఉత్పనమైనలావా దేవీల నుండి అతని లేదా ఆమె బాధ్యతలను నిరాకరించగలాడా ?"

ఒక సాధారణ కారణం ఏమనగా , కక్షిదారులుకు అట్టి చట్టము యొక్క గణనీయమైన ప్రశ్నలు తిరిగి పొందు పర్చినట్లు , అప్పీళ్ళు అంతిమముగా నిర్ణయించే వరకు అనగా ప్రేరేపించబడిన తీర్పు మరియు ఉత్తర్వులు వచ్చే వరకు అతని దృష్టికి తేబడలేదు.

ఆ కారణము చేత , సవాలు చేయబడిన తీర్పు మరియు ఉత్తర్వులు కొట్టి వేయడానికి మాకు ఏ మాత్రం సంకోచము లేదు. అయితే వివాదము యొక్క యోగ్యతపై మేము ఏ విధమైన ఎటువంటి అభిప్రాయము వెలియబుచ్చకుండా సెకండ్ అప్పీళ్ళు , గతంలో రూపొందించిన చట్టం యొక్క గణనీయైన ప్రశ్నలు తేది. 03-03-2005 నాటి ఉత్తర్వుల ద్వారా ఇచ్చినవి , లేదా మరిఏమైన చట్టం యొక్క గణనీయైన ప్రశ్నలతో వాటిని ఇరు పక్షాల వారికి అవకాశము ఇచ్చిన పిదవ వాటిని ఆమోదించుట కొరకు కక్షిదారులను తిరిగి హైకోర్టులో సెకండ్ అప్పీళ్ళు పున: విచారణ కొరకు పంపడమైనది.

ఇంకోమాటలో చెప్పాలంటే , సదరు సెకండ్ అప్పీళ్ళను వాటి యోగ్యతపై క్రొత్తగా న్యాయపరంగా నిర్ణయించవలెను. మేము హైకోర్టు వారికి అన్ని ప్రశ్నలపై నిర్ణయం తీసుకొను అధికారం వారికి తెరిచి ఉంచినాము. కక్షిదారులు తేది. 12-11-2018నాడు హైకోర్టు నందు హాజరు కావలయును. హైకోర్టు సదరు త్రిప్పి పంపిన అప్పీళ్ళను త్వరితగతిన పరిష్కరించవలెను.

ఆ విధముగా ,ఈ అప్పీళ్ళు అనుమతించబడి హైకోర్టు వారు ఇచ్చిన తీర్పు మరియు ఉత్తర్వులను కొట్టి వేయడమైనది. పైన తెల్పిన సెకండ్అప్పీళ్ళను మళ్ళీ క్రొత్తగా నిర్ధారించుటకు మళ్ళీ అదే నంబరుతో పునరుద్ధబడినవి.

ఖర్చులు ఏమియు లేవు.

(ఏ.ఎమ్. ఖన్విల్కర్)
..........న్యాయమూర్తి

(యల్. నాగేశ్వర రావు)

..........న్యాయమూర్తి

న్యూఢిల్లీ,
అక్టోబర్ 09, 2018.

**గమనిక :** స్థానిక భాషలో అనువధించబడిన తీర్పు , అతడు/ఆమె యొక్క స్థానిక భాషలో అర్ధం చేసుకోవడానికి మాత్రమే పరిమితము. ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలమునకు ఆంగ్లమున గల తీర్పు ప్రామాణికమైనది.